

ఐటిఐ మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

జిల్లా ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ కళాశాలల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఐదో విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైనట్లు ఐటిఐ కళాశాలల ప్రవేశాల జిల్లా కన్వీనర్ ఎల్.సుధాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 16వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల్లోపు iti.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏ ఐటిఐలో చేరాలంటే ఆ ఐటిఐకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐలో 16న సాయంత్రం నాలుగు గంటల్లోగా ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలన చేసుకోవాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన చేసుకున్న అభ్యర్థులే కౌన్సెలింగ్‌కు అర్హులని స్పష్టం చేశారు. ఏ ఐటిఐలో దరఖాస్తు చేస్తే అ ఐటిఐకి ఈనెల 17న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు.

వైద్య కళాశాలలపై ప్రై'వేటు'

- పేదల జీవితాలతో కూటమి ప్రభుత్వ చెలగాటం
- పిపిపి విధానాన్ని అడ్డుకుంటాం
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మాజీ మంత్రి, వైసిపి నాయకులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యం, విద్య ప్రైవేటీకరణ వల్ల సమాజానికి హాని చేకూరుతుందని చెప్పారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల ఒక విద్యార్థి నుంచి రూ.ఐదు కోట్లు ప్రైవేట్ యాజమాన్యాలు తీసుకుంటాయని, పేద విద్యార్థులకు వైద్య విద్య అందదని చెప్పారు. రూ.5 కోట్లు ఖర్చు చేసిన విద్యార్థి వైద్యంతో వ్యాపారం చేస్తాడని, దీంతో ప్రజలకు తీరని నష్టం కలుగుతుందన్నారు. వైద్య కళాశాలలు పూర్తయి అందుబాటులోకి వస్తే ప్రైవేటు ఆస్పత్రుల దోపిడీకి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుందన్నారు. ఇందులో భాగంగానే గత వైసిపి ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత వైద్యం అందాలని, పేద మెరిట్ విద్యార్థులకు వైద్య విద్య చేరువ కావాలని 17 కళాశాలలు ఏర్పాటు చేసిందని తెలిపారు.

కరోనా సమయంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలు అందాయన్నారు. కరోనా భయాన్ని అడ్డం పెట్టుకుని ప్రైవేట్ ఆస్పత్రులు దోచుకుంటున్న తరుణంలో ఉచిత వైద్యం అందించి ప్రభుత్వాస్పత్రులు పోషించిన పాత్ర ఎంత చెప్పుకున్నా తక్కువేనని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితులను చూశాక కూడా వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలన్న నిర్ణయం తీసుకోవడం అందరినీ ఆవేదనకు గురిచేస్తోందన్నారు. నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని 16 నెలల పాలనలోనే స్పష్టమైందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

ఆరోగ్యశ్రీ నిర్వీర్యం

కీ.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని, పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేశారని చెప్పారు. ఆరోగ్య ఆసరా కార్యక్రమం కింద రోగి కోలుకునే సమయంలోనూ ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు పెండింగ్ పెట్టడంతో వైద్యం నిరాకరించే పరిస్థితి వచ్చిందంటే, ఈ ప్రభుత్వానికి ప్రజారోగ్యంపై ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టమవుతోందన్నారు. ఆరోగ్యశ్రీ అమల్లో ప్రభుత్వం విఫలం కావడంతో పేదలకు వైద్యం అందకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

పిపిపి విధానాన్ని అడ్డుకుంటాం

ప్రజలను పీడించుకు తినే ప్రైవేట్ వైద్యాన్ని ప్రోత్సహించడం ప్రభుత్వాలకు మంచిది కాదని హితవు పలికారు. స్వప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రభుత్వాలు కట్టుబడి పనిచేయాలన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను ప్రైవేటు ఆస్పత్రులకు బలి ఇచ్చే కార్యక్రమాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేకుంటే వైసిపి తరుపున ఉద్యమించి ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ప్రభుత్వం తీసుకున్న పిపిపి విధానంతో ప్రజారోగ్యాన్ని బలిపీఠంపై పెడితే బాధ్యతాయుత ప్రతిపక్షంగా ప్రజా పోరాటాలతోనే అడ్డుకుంటామన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు ఎం.వి స్వరూప్, మామిడి శ్రీకాంత్, గేదెల పురుషోత్తం పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ ఉద్యోగుల సమ్మె

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యుత్ సంస్థ పరిరక్షణ, ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 15 నుంచి విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు తెలిపారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమ్మె సన్నాహక సమావేశాన్ని నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసే వరకు, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్-2 కార్మికులకు న్యాయం చేసే వరకు పోరాడుతామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. కారుణ్య నియామకాల్లో అన్యాయాన్ని నివారించాలని, నగదు రహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు రూ.192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాల్లో వ్యత్యాసాన్ని నివారించడంతో పాటు ఎరియర్స్ చెల్లించవచ్చని చెప్పారు. పీస్ రేట్ వర్కర్లు, ఎస్.పి.ఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్లకు, పిసిఎలకు, ఎటిఎం లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం చెల్లించవచ్చన్నారు. అర్హత కలిగిన ఉద్యోగులకు జెఇ, జెఎ కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ధరలు పెరుగుతున్నా నాలుగు పెండింగ్ డిఎలు విడుదల చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. విద్యుత్ స్టోర్ హమాలీలకు ఓపెన్ టెండర్లు రద్దు చేసి, పని చేసే వారికే ఉపాధి కల్పించాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని, లేకుంటే సమ్మెకు యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. జిల్లాలోని మేధావులు, ప్రజలు, రైతులు, పలు ప్రజా సంఘాలు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులకు అండగా నిలబడి సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎం.ఆదినారాయణమూర్తి, పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాష్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

క్యాంటీన్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో క్యాంటీన్ నిర్వహణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ బి.అడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారం వర్సిటీ వెబ్‌సైట్ www.brau.edu.inలో ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా వర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయానికి అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నేరుగా గానీ 98662 99401, 99893 40933 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

బ్లాస్టింగ్‌లో నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు

- ఉరుములు, మెరుపుల సమయంలో పేలుళ్లు వద్దు
- కార్మికులకు గ్రూపు ఇన్సూరెన్సు తప్పనిసరి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

క్వారీల బ్లాస్టింగ్‌లో నిర్లక్ష్యం వల్ల చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. గ్రానైట్ క్వారీల యాజమాన్యాలతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి మంగళవారం సమీక్షించారు. ప్రమాదాలకు అవకాశం ఉండే వర్షం, మెరుపులు, ఉరుముల సమయంలో పేలుళ్లు నిర్వహించవద్దని సూచించారు. గ్రానైట్ పరిశ్రమల్లో భద్రత, రక్షణ ముఖ్యమన్నారు. కార్మికుల ఆర్థిక భరోసా కోసం గ్రూపు ఇన్సూరెన్సు ఉండాలని స్పష్టం చేశారు. పేలుళ్ల సమయంలో నిబంధనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లైసెన్సులు లేని క్రషర్స్ ఉంటే నిలుపుదల చేయాలని ఆదేశించారు. గ్రానైట్ కేంద్రాలను తనిఖీలు చేయాలని జిల్లా అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. వాతావరణ కేంద్రం జారీ చేసిన వాతావరణ పరిస్థితులు ఆధారంగా తక్షణమే ప్రమాద సైరన్ వేయాలని చెప్పారు. గ్రానైట్ పరిశ్రమలు పకడ్బందీగా నిబంధనలు అమలు చేయాలన్నారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ దినేష్ మాట్లాడుతూ కార్మికులు ఇఎస్ఐ పరిధిలో ఉంటే కేంద్ర ప్రభుత్వం వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. డిసెంబర్ 31 వరకు రిజిస్ట్రేషన్లకు సమయం ఉన్నట్టు తెలిపారు. వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు 10 సెంట్లు భూమి కావాలని గ్రానైట్ అసోసియేషన్ కోరగా స్థలం కేటాయించాలని టెక్కలి ఆర్‌డిఒను కలెక్టర్ ఆదేశించారు. గనుల శాఖ ఉప సంచాలకులు మోహనరావు మాట్లాడుతూ లైసెన్సు ఉన్న వారితోనే పేలుళ్లు చేయించాలన్నారు. పేలుళ్లకు ముందుగా దగ్గరలో గ్రామస్తులు ఎవరైనా ఉంటే వారిని దూరంగా పంపించాలన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కరుణశ్రీ, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి మోహనరావు, ఆర్‌డిఒలు కె.సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, డిఎస్‌పి వివేకానంద, క్వారీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు రైతుసంఘం మహాసభలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఎపి రైతుసంఘం జిల్లా 15వ మహాసభలను ఈనెల 15, 16 తేదీల్లో టెక్కలిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా కార్యదర్శి కె.మోహనరావు తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నగరంలోని రైతుసంఘం జిల్లా కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల సందర్భంగా 15న టెక్కలిలో ప్రదర్శన, సభ నిర్వహిస్తామన్నారు. రైతు సమస్యలపై మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రైతాంగ సమస్యలపై... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై రైతుసంఘం అనేక పోరాటాలు చేస్తోందని చెప్పారు. జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి చివర భూములకు నీళ్లు ఇవ్వాలని, రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాలని పోరాడుతోందన్నారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలను చేపడుతోందన్నారు. జిల్లాలో వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, దళారీ వ్యవస్థని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బగాది వాసు, తెప్పల అజయ్ కుమార్, కరగాన కొండయ్య, వెలమల రమణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రైతుసంఘం నాయకులు

గంజాయితో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న కర్నాటక రాష్ట్రం బళ్లారికి చెందిన అంబరీష్, ఆర్.వెంకట సాయిని అరెస్టు చేసి, 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబరీష్, వెంకటసాయి ఒడిశాలో 30 కేజీల గంజాయిని కొని కర్నాటక వెళ్లేందుకు బరంపురం రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. అక్కడ తనిఖీలు ఎక్కువగా ఉండడంతో బస్సులో ఇచ్ఛాపురం వచ్చి రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. వీరు గంజాయిని తీసుకెళ్తే రూ.పది వేలు ఇస్తారని తెలిపారు. వీరి నుంచి 30 కేజీల గంజాయి, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి పట్టణ ఎస్ఐ రవివర్మ పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న సిఐ చిన్నంనాయుడు

రెవెన్యూ, వైద్య సేవల్లో వేగం పెంచాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రెవెన్యూ, వైద్య సేవలు ప్రజలకు అందించడంలో వేగం పెరగాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి మండల స్థాయి అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈనెల 18వ తేదీలోగా ఈ-క్రాప్ వివరాల నమోదు ప్రక్రియ శత శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. లక్ష్యాన్ని చేరుకున్న లావేరు మండల బృందాన్ని అభినందించారు. అదే మండలంలోని గుర్రాలపాలెంలో పారిశుధ్య నిర్వహణ తీరు మెరుగుపరచాలని ఆదేశించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నవభారత్ జంక్షన్ నుంచి పాత బ్రిడ్జి జంక్షన్ మధ్య రోడ్డు మరమ్మతు పనులు వెంటనే మొదలుపెట్టాలని, నగరంలో రోడ్లపై గుంతలు ఉండరాదని స్పష్టం చేశారు.

నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో ప్రధాన రోడ్లపై పశువుల సంచారాన్ని నిరోధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాటి యజమానులపై కేసులు పెట్టాలని సూచించారు. పాఠశాలలు, వసతిగృహాల్లో నీటి నాణ్యత పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని, డయాగ్నస్టిక్ సేవలు, మందుల పంపిణీ అంతరాయం లేకుండా కొనసాగాలన్నారు. సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమల్లో వేగం పెంచాలని ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ బాధితుల పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే మంజూరు చేయాలని సూచించారు.

పిఎం ఆదర్శ గ్రామ యోజన కింద 11 గ్రామాలు ఎంపిక అయ్యాయని, వాటిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన వాహనాల గురించి ఆరా తీశారు. సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన డాక్యుమెంటేషన్‌ను మొబైల్ యాప్ ద్వారా పకడ్బందీగా పూర్తి చేయాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రీ సర్వే పనులను గడువులోగా పూర్తి చేసి తుది విడత సర్వే పనులు త్వరగా మొదలు పెట్టాలన్నారు. వారం లోపే ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిమాండ్ ఉన్న చోట్ల ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌కు 32 దరఖాస్తులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌కు 32 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన హెవీ డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెవీ లైసెన్స్‌లతో యువత డ్రైవింగ్‌లో ఉపాధి పొందవచ్చన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా హెవీ లైసెన్స్ పొందేందుకు లైట్ మోటారు వెహికిల్ లైసెన్స్ ఉన్న అభ్యర్థుల నుంచి గత నెలలో దరఖాస్తులు ఆహ్వానించగా 32 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఎచ్చెర్లలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ పి.వి గంగాధర్ అభ్యర్థులకు డ్రైవింగ్‌లో నైపుణ్యాలను పరిశీలించారు. 32 మంది అభ్యర్థుల్లో పది మందిని ఎంపిక చేయనున్నారు. సర్టిఫికేట్ల పరిశీలనలో ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఆర్.గడ్డెమ్మ, ఆర్‌టిసి ఒకటో డిపో డిఎం అమరసింహులు, పిఆర్‌ఒ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





జీవన ఎరువులతో మేలైన దిగుబడులు

ప్రజాశక్తి - సరుబుజ్జిలి

రైతులు జీవన ఎరువుల వినియోగం ద్వారా నేల సారాన్ని పెంచుకుని, పంట దిగుబడులు మెరుగుపరుచుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. జీవన ఎరువులపై అవగాహనా వారోత్సవాలు మండలంలోని వెన్నెలవలసలో మంగళవారం ప్రారంభించారు. ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలు 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జీవన ఎరువులైన అజటోబ్యాక్టర్, అజోస్పైరిల్లమ్, ఫోస్ఫేట్ సొల్యూబిలైజింగ్, రైజోబియం, జింక్‌ను కరిగించే సూక్ష్మజీవులు వాడడం ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని 30 శాతం వరకు తగ్గించుకోవచ్చని తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కర్మయోగి ఫేజ్-1 పథకం అమలులో భాగంగా బూర్జ, సరుబుజ్జిలి మండలాల అధికారులు, ట్రైబల్ శాఖ అధికారులు సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే రవికుమార్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన ఆధునిక టెక్నాలజీతో కూడిన సదుపాయాల విస్తరణ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆదివాసీ ప్రజల జీవన స్థాయిని పెంపొందించడం విద్య, వైద్య రంగాల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పథకం అమలులో పారదర్శకత, సమయపాలన పాటిస్తూ ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు సంబంధిత విభాగాల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

బాధ్యతగా పనిచేయాలి

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గంలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. టిడిపి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సచివాలయ ఉద్యోగులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. మీ పరిధిలో కాకుండా ఉండే సమస్య అయితే ఎక్కడ పరిష్కారం అవుతుందో వారికి సామరస్యంగా వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎపిటిసిస్ చైర్మన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పి.విఠల్‌రావు, గాలి కృష్ణారావు, కమిషనర్ ఎన్.రామారావు, ఎంపిడిఒ ఓ.వసంతకుమార్ పాల్గొన్నారు.

25లోగా పంట నమోదు

టెక్కలి రూరల్ : ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు పండించే ప్రతి పంటనూ గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద పంట నమోదు విధిగా చేసుకోవాలని ఎఒ ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పంట నమోదుచేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందుతాయన్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టపరిహారం అందుతాయని అన్నారు. ప్రతి రైతూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు.

ఎన్ఎంఎస్ఎస్ స్టడీ మెటీరియల్ ఉపయోగం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు రూపొందించబడిన ఎన్ఎంఎంఎస్ రీజనింగ్ స్టడీ మెటీరియల్ ఎంఇఒ డాక్టర్ సుజాత, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సత్యనారాయణ, ఎర్నాగుల వాసుదేవరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక కార్యదర్శి కొత్తకోట అప్పారావులు మంగళవారం యుటిఎఫ్ కార్యాలయంలో విడుదల చేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన ఎడ్యుకేషన్ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక యుటిఎఫ్ సంయుక్తంగా



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

8వ తరగతి విద్యార్థులు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్ కోసం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్ మోడల్‌గా ఉపయోగించి విద్యార్థులను ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని విద్యార్థులకు స్టడీమెటీరిల్ అందిస్తున్న జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులకు అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేయాలని కోరారు. అక్టోబరు 18న ఉదయం 10 గంటలకు అన్ని ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావు, జిల్లా నాయకులు పూజారి గోవిందరావు, కందుల అశోక్, పి.కూర్మారావు, బొడ్డేపల్లి జనార్ధనరావు, జిల్లా కోశాధికారి వి.ఎస్.కుమార్, వివిధ అకడమిక్ ఫోరాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, చెకుముకి సైన్స్ సంబరాల ప్రతినిధులు, సైన్స్ ఉద్యమాభిమానులు ఎస్.నరసింహమూర్తి, బి.జనార్ధనరావు, డి.ఉమాశంకర్, మెండ శ్యామలరావు, ఎస్.రాజా, బి.శ్రీనివాసరావు, టి.లోకేశ్వరరావు, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు



ఇచ్ఛాపురం : మాట్లాడుతున్న విప్ అశోక్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

అంగన్వాడీ కార్యకర్తల జీతాల పంపుపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ఆర్థికపరమైన సమస్య వల్ల ఆలస్యమవుతుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎం.రాజేశ్వరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లి తర్వాత తల్లి స్థానంలో అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోషణ చాలా అవసరమన్నారు. గర్భిణులకు, బాలింతులకు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషణ పదార్థాలు అందిస్తూ వారి ఆరోగ్య రక్షణకు కృషి చేయాలన్నారు. చిన్నారులు మొదటి మెట్టు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా జరుగుతుందన్నారు. జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన వివిధ పోషణ స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్‌కు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మణిచంద్ర ప్రకాశ్, పట్టణ అధ్యక్షుడు పత్రీ తవిటయ్య, మండల అధ్యక్షులు లోపింటి పద్మనాభం, టిడిపి నాయకులు కాళ్ల జయదేవ్, నందికి జాని, లీలారాణి, కాళ్ల దిలీప్‌కుమార్, రెయ్య జానికిరామ్, కృష్ణయ్య, ఎస్.శేఖర్, సంతోష్, గవరయ్య, ఉనా సంతోష్ పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని లావేటిపాలెంలో ఐసిడిసి సిడిపిఒ కూన రూపాలత ఆధ్వర్యాన రాష్ట్రీయ పోషణ మాస వారోత్సవాలు సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ బగాది ఉష, పాఠశాల హెచ్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు యినపకుర్తి సుజాతాదేవి, అన్నపూర్ణపత్ర, నారాయణమ్మ పాల్గొన్నారు.



లావేరు : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు



క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న రమేష్

పిఎంశ్రీతో పాఠశాలల అభివృద్ధి

కవిటి: పిఎంశ్రీ పథకాన్ని ఉపయోగించి పాఠశాలలో అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర విద్యా పరిశీలకులు పుల్లట రమేష్ సూచించారు. ఈ మేరకు మండలంలోని రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్, ఆటస్థలం, తాగునీరు, కిచెన్ గార్డెన్, లైబ్రరీ రూమ్ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలల్లో కొత్తగా చేరిన ఏడుగురు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

18న 'అజ్ఞాతవాసం' నాటిక ప్రదర్శన

ప్రజాశక్తి- ఆమదాలవలస

మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులోని గేదెలవానిపెటలో ఈ నెల 18న రాత్రి 8.30 గంటలకు పట్టణానికి చెందిన రచయిత కవి కుప్పిలి వెంకట రాజారావు రచించిన 'అజ్ఞాత వాసం' అనే సందేశాత్మక నాటికను ప్రదర్శించనున్నట్లు కళాకారుల సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. కవి రచయిత రాజారావు మాష్టారు గతంలో కూడా సామాజిక అంశాలపై పలు నాటికలను రచించి మంచి గుర్తింపు పొందారు. ఆయన రచించిన 'పులి కాలం' నాటిక గత సంవత్సరం పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఖర్గపూర్‌లో జరిగిన అఖిల భారతస్థాయి పరిషత్ నాటికల పోటీల్లో ప్రదర్శించారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆలోచనతో రూపొందించిన 'అజ్ఞాత వాసం' నాటిక ప్రేక్షకులను ఆలోచనలో ముంచుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నాటికను చూడడానికి గ్రామస్థులు సాంస్కృతిక అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబువి డైవర్షన్ రాజకీయాలు



టెక్కలి రూరల్ : కల్తీ మద్యం తయారీ ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని టెక్కలి వైసిపి సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. టెక్కలి వైసిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలతో పాటు జిల్లాలో కూడా కల్తీ అక్రమ మద్యం తయారవుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. నకిలీ మద్యంపై సిబిఐ విచారణను ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. టెక్కలి నియోజకవర్గంలో వెయ్యి బెల్ట్ షాపులు నడుపుతున్నారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

పిపిఎస్ సభ్యుడు మృతి



గంగాధర్ (ఫైల్)

సోంపేట : సోంపేట పట్టణానికి చెందిన పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యుడు సదాశివుని గంగాధర్ (56) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ వై.కృష్ణమూర్తి, తీర ప్రాంత మత్స్యకార ఐక్యవేదిక సభ్యులు ఆయన మృతిపై సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థర్మల్ ఉద్యమంలో రెండున్నరేళ్లపాటు కొనసాగిన రిలే నిరాహార దీక్ష శిబిర నిర్వహణ బాధ్యతను సేవా దృక్పథంతో నిర్వర్తించారని గుర్తుచేసుకున్నారు. ఆయన మృతిపై ద్రిగ్భాంతి కలిగించిందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. వారితో పాటు బీన ఢిల్లీరావు, సూరాడ చంద్రమోహన్, వి.నాగు సంతాపాన్ని తెలియజేశారు.



గార్డెన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

టెర్రస్ గార్డెన్ ఆదర్శం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరంలోని గూనపాలెంకు చెందిన దీర్ఘాసి రత్నకుమారి టెర్రస్ గార్డెన్ నిర్వహిస్తుంది. పూల మొక్కలు, కూరగాయాలు సేంద్రీయ పద్ధతిలో సాగుచేస్తుంది. నగరపాలక సంస్థ నుంచి స్వచ్ఛాంధ్ర అవార్డు సైతం అందుకుంది. ఈ టెర్రస్ గార్డెన్‌ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం పరిశీలించారు. సాగుతీరు పరిశీలించారు. సాగు చేస్తున్న విధానాన్ని ఆమె నుంచి తెలుసుకున్నారు. మహిళలు ఈ సాగును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

చెట్టు కాదు... విద్యుత్ స్తంభం



స్తంభానికి అల్లుకున్న తీగలు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండలంలోని బట్నువానిపేట వద్ద నుంచి జరజం వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న విద్యుత్ స్తంభానికి పచ్చని తీగలు అల్లుకున్నాయి. వీటి వల్ల ఎప్పటికప్పుడు నిప్పులు రాలుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదం సంభవించకుండే విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎఇ బి.హరికృష్ణను ఫోన్‌లో వివరణ కోరగా స్పందించలేదు.



పనులను పరిశీలిస్తున్న నాయకులు

రాపాకలో సిసి రోడ్డు పనులు

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని రాపాకలో కూటమి నాయకుల ఆధ్వర్యాన మంగళవారం సిసి రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలోని జంగం రచ్చబండ నుంచి చిన్న చెట్టు వరకు సుమారు రూ.26 లక్షలతో సిసి రోడ్లు, కాలువల నిర్మాణ పనులను చేపడుతున్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఖండాపు శ్రీనివాసరావు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడా చిన్నమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

నైపుణ్యాభివృద్ధికి స్కిల్ టెస్టు

ఎచ్చెర్ల: విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధి మెరుగుపరిచి ఎక్కువ మంది ఉద్యోగాలు కల్పనకు శిక్షణ ఇస్తున్నామని ఆర్‌జియుకెటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర సంద్ర అన్నారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో టివిఎస్‌టిఎస్ సహకారంతో స్కిల్ సెన్సస్ టెస్టును మంగళవారం నిర్వహించారు. పర్యవేక్షకులుగా ఇఇటిపి డీన్ పి.శ్యామ్, స్కిల్ సెన్సస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఎఒ డాక్టర్ ముణి రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫర్ డీన్ డాక్టర్ గేదెల రవి పాల్గొన్నారు.



వివరాలను సేకరిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

తండ్యాంలో కార్డాన్‌సెర్చ్

పొందూరు: మండలంలోని తండ్యాంలో ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యాన మంగళవారం వేకువ జామున కార్డాన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా ఉన్న ద్విచక్ర వాహనాల వివరాలను అడిగి నమోదు చేశారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తూరు మండల సమావేశం

కొత్తూరు : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వి.నీరజ ఒక ప్రకటలో తెలిపారు. ఎంపిపి సవర సావిత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సర్పంచ్, ఎంపిటిసిలు విధిగా మండల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.



సర్వే చేస్తున్న అధికారులు

భూ సర్వే అడ్డగింత

ప్రజాశక్తి- మందస

మండలంలోని కొండలోగాం పంచాయతీ చాపరాయి వీధిలో ఉన్న భూములను సర్వే చేసేందుకు సర్వేయర్ బాబూరావు, విఆర్ఒ జె.తులసీదాస్ మంగళవారం వెళ్లారు. రెవెన్యూ అధికారుల సర్వేను జయరాజు, మాధరావుల కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కరగాన సుదర్శన్ యాదవ్ తండ్రి సింహాద్రి ఆరేళ్ల కిందట కొనుగోలు చేసిన ఈ భూములను పలాస మండలం చిన్నగురుదాసుపురానికి చెందిన కరగాన సుదర్శన్ యాదవ్ కొనుగోలు చేశారు. ఈ భూములు అభివృద్ధి చేసేందుకు వెళ్లిన సుదర్శన్ యాదవ్‌ను జయరాజు, మాధవరావులు గొడవ పడ్డారు. ఆక్రమణదారులపై భూ యజమాని సుదర్శన్ మందస పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తన భూములను సర్వే చేసి తనకు అప్పగించాలని మందస రెవెన్యూ అధికారులకు పిజి ఆర్ఎస్‌లో పలు దఫాలు దరఖాస్తు చేసుకున్నారు. తహశీల్దార్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఆర్ఐ, సర్వేయర్, విఆర్ఒలు భూములను సర్వే చేశారు. దీంతో ఇరు కుటుంబీకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడున్న రెవెన్యూ అధికారులు ఇరు గ్రూపులకు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఇరు కుటుంబ సభ్యులకూ నోటీసులు ఇస్తామని, అప్పుడు హాజరు కావాలని సూచించారు.

'ఐతమ్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో మంగళవారం ఎంపికలు నిర్వహించామని డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఎంపికల్లో సిఎస్ఇ, ఇసిఇ భాగాలకు చెందిన ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంపికయ్యారని అన్నారు. తమ సాంకేతిక నైపుణ్యంతో ఐటి రంగ సంస్థ 'పాల్టేక్, యూనిస్ట్రింగ్ టెక్ సొల్యుయేషన్"లో రూ.ఆరు లక్షలు ప్రథమ వార్షిక వేతన ప్యాకేజీతో ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఈ విజయాలు ఐతమ్ అందిస్తున్న నాణ్యతా విద్య, సాంకేతిక శిక్షణా ప్రమాణాలకు నిదర్శనమన్నారు. ప్రపంచస్థాయి ఐటి సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు పొందడం గర్వకారణంగా



ఎంపికైన విద్యార్థులు

భావించారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ అధ్యాపకులు సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక తరగతులతో పాటు మేధావులతో ప్రత్యేక శిక్షణలు అందించడం వల్ల ఇటువంటి సంస్థల్లో ఉద్యోగం పొందడం సాధ్యమైందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆయా విభాగాల హెచ్ఒడిలు డాక్టర్ వై.రమేష్, డాక్టర్ అశోక్‌కుమార్, డీన్ ప్లేస్‌మెంట్ డాక్టర్ ఎం.సంతోష్‌కుమార్ అభినందించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ దుర్గాప్రసాద్

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

నరసన్నపేట: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. నరసన్నపేట ప్రధాన రహదారిపై మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు లైసెన్స్‌లు, మిగతా పత్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మైనర్లు వాహనాలు నడిపి అపరాధ రుసుంతో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- పర్లాకిమిడి

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ముచ్చి బంగారయ్య డిమాండ్ చేశారు. గజపతి జిల్లాలోని వివిధ సమస్యలపై ప్రజా సంఘాల నాయకులు జిల్లా అదనపు అధికారిని మంగళవారం వినతిపత్రం అందజేశారు. ధాన్యం, మొక్కజొన్న పంటలకు మండీ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. తుపాను కారనంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేయాలన్నారు. పేదలకు ఆదాని సోలార్ విధానంతో సంబంధం లేకుండా ఉచితంగా 300 యూనిట్లు వరకు విద్యుత్ అందించాలన్నారు. నివేదించిన నివాస గృహాలకు



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పట్టాలు ఇవ్వాలన్నారు. నివేదించిన అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. పర్లాకిమిడి బస్టాండ్‌లో పాడైన మరుగు దొడ్లను వెంటనే పున్ణనిర్మించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో దొండపాణి రైతో, గోకులో, సునామి మండల్, గజపతి జిల్లా రైతు కూలీ, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రొక్కం లోకనాథం, అంబేద్కర్ వీకర్ష సెక్షన్ సంక్షేమ సంఘం కార్యదర్శి కింజరాపు బాలకృష్ణ, కార్మికుడు శ్రీను బెహరా తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం : బాణసంచా కాల్చుతున్న ఎంపీ అప్పలనాయుడు

ఐటి హబ్‌గా మారనున్న విశాఖ

ప్రజాశక్తి- రణస్థలం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటి హెచ్ఆర్‌డి నారా లోకేష్ కృషితో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవి, నిర్మలా సీతారామన్, గూగుల్ కంపెనీ సిఇఒ కురియన్ థామస్ ఆధ్వర్యాన విశాఖపట్నం నగరాన్ని ఆసియాలోనే అతిపెద్ద ఎఐ సిటిగా, ఐటి హబ్‌గా, టెక్నాలజీ ఇన్నోవేషన్స్ రంగాలకు కేరాఫ్ గా మార్చేందుకుగాను ప్రభుత్వం ప్రపంచ ఐటి దిగ్గజ సంస్థ గూగుల్‌తో 'భారత్ ఎఐ శక్తి' కార్యక్రమం నిర్వహించారని అన్నారు. విశాఖలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిగా రూ.87,250 కోట్లతో సుమారు రెండు లక్షల మందికి ఉపాధి అవకాశం కల్పించేలా ప్రతిపాదనలు చేసుకొని ఒప్పందం కుదుర్చుందన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

ఆమదాలవలస : రాష్ట్రంలోని యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. మంగళవారం విశాఖపట్నంలో గూగుల్ సంస్థ ఏర్పాటు కానున్న నేపథ్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, టిడిపి రాష్ట్ర నాయకులు మొదలవలస రమేష్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, టిడిపి నాయకులు అన్నెపు భాస్కరరావు, నాగళ్ళ మురళీధర్ యాదవ్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయబోతున్న సంస్థతో ప్రభుత్వం ఎంఒయు కుదుర్చుకోడంపై ఎమ్మెల్యే గొండు శంకర్ హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం పట్టణంలో మంగళవారం బాణసంచా కాల్చి కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి ఆర్థిక దూరదృష్టిగా వివరించారు.



ఆమదాలవలస : బాణసంచా కాల్చుతున్న ఎమ్మెల్యే రవికుమార్



మాట్లాడుతున్న దాసరి రాజు

రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక ఆరోపణలు

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

తన రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక కొంతమంది కూటమి నాయకులు, వైసిపి నాయకులు కలిసి తనను అభాసుపాలు చేయ్యడానికి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తన వ్యక్తిగత వ్యవహారం, భార్యాభర్తల మధ్య అభిప్రాయాలతో విడాకులు కోసం న్యాయ స్థానంలో ఉందన్నారు. తమ మధ్య జరిగిన ఘర్షణను అవకాశంగా తీసుకుని కొంతమంది నాయకులు తనను అప్రదిష్టపాలు చేయడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ముమ్మరంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ మండలంలోని కొలిగాం, కీర్తిపురం, బొడ్డబడా గ్రామాల్లో మంగళవారం సంతకాలను సేకరించారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఎంపిపి బోర పుష్ప, మాజీ ఎంపిపి కారింగి మోహనరావు, సర్పంచ్ సంతోష్, ఎంపిటిసి పుష్ప పాల్గొన్నారు.

లావేరు: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని, అందుకు ప్రైవేటీకరణ చేయొద్దని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని తామాడలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యాన సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని అన్నారు. ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ, ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, వైసిపి మండల అధ్యక్షులు డి.రాజీనాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని బొరివంకలో వైసిపి ఆధ్వర్యాన కోటి సంతకాల ఉద్యమం నిర్వహించారు. మెడికల్ కాలేజీ అంశంలో కూటమి ప్రభుత్వం ప్రైవేట్ విధానాలను అనుసరిస్తోందని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ కూటమి ప్రభుత్వం అక్రమాలు గ్రామస్తులకు వివరిస్తూ సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పూడి నీలాచలం, సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఎంపిటిసి దుద్ది సతీష్, దుద్ది ధర్మారావు, బెందాళం సీతారామూర్తి, బల్లెడ వైకుంఠమణి, వెంకటేష్, లోళ్ల కింగ్, ఎరుకునాయుడు, మన్మథరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయొద్దని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి డిమాండ్ చేశారు. మండలంలోని చాపర పంచాయతీలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం సంతకాలను సేకరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, వైసిపి మండల అధ్యక్షులు జయమునిరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఊర్లన బాలరాజు, కరణం శశిభూషణరావు, సవర సుభాష్, బాస్కరరావు, సలాన చిట్టి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని చిన్నసాన, జీయన్నపేట, తర్లిపేట, చీపుర్లపాడు పంచాయతీలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ సంతకాలను సేకరించారు. అలాగే చిన్నబమ్మిడి, పెద్దబమ్మిడి, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు హేమసుందర్ రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామారావు, జెడ్‌పిటిసి వెంకటరావు, నందిగాం ఎంపిపి శ్రీరామ్మూర్తి, సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు, అప్పలస్వామి, ఎంపిటిసి బొడ్డు అప్పన్న పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ



లావేరు : ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు



గారలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మహిళా భద్రతకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పోలీసులు తెలిపారు. జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో నరీశక్తి యాప్, మహిళల భద్రతపై మంగళవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు కళాశాలలు, పాఠశాలలు సందర్శించి మహిళ భద్రత, మాదక ద్రవ్యాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ సేఫ్టీ, రోడ్డు సేఫ్టీ, శక్తి యాప్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్‌లపై విస్తృతంగా అవగాహన కల్పించారు. డయల్ 112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఉమెన్ సేఫ్టీ 181, సైబర్ టోల్ ఫ్రీ 1930, ఈగల్ 1972, శక్తి యాప్ అత్యవసర సేవలపై విద్యార్థులకు వివరించారు.



చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

అన్నాజీరావుకు పరామర్శ

ప్రజాశక్తి- ఆమదాలవలస

కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు తల్లి రత్నాలమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు అన్నాజీరావును మంగళవారం పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పరామర్శించిన వారిలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆల్ ఇండియా బిసి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రైల్వే కార్మిక నేత పప్పల రామమోహనరావు, వాల్తేరు డివిజన్ డిప్యూటీ డివిజనల్ కో-ఆర్డినేటర్ చందన్ కుమార్, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డేపల్లి దామోదరరావు, కె.వి.ఎస్.నాయుడు, తమ్మినేని రమణమూర్తి, రాష్ట్ర చేనేత, జౌళిశాఖ జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బగాతి కిషోర్, సిఎస్ఎన్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ తాండ్ర సునీల్ ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న వెంకటేష్

సైబర్ నేరాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

సైబర్ మోసాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. మండలంలోని షళంత్రి పంచాయతీ పరిధిలోని బురిడివలసలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యాన మంగళవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల్లో అమలవుతున్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎటిఎం కార్డుల వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. సైబర్ మోసాల నివారణకు టోల్ ఫ్రీ నంబరు 1930, రిజర్వ్ బ్యాంకు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ఫిర్యాదులకు 14448 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఎం గోవిందరాజులు, సిసి డి.కనకమహాలక్ష్మి, సిఎఫ్ భవాని, సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ బొడ్డేపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వ వైద్య విద్య దూరం

ప్రజాశక్తి- పోలాకి



మాట్లాడుతున్న కృష్ణచైతన్య

కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్య దూరం చేస్తుందని జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని సుసరాం - చెల్లాయివలస - పిరియగ్రహం క్లస్టర్ పరిధిలోని కళ్యాణ మండపంలో రచ్చబండ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి హయాంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని, అందులో ఏడు కాలేజీలు నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. ఐదు కళాశాలలు వైద్య విద్య కొనసాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసి పేదలకు వైద్య విద్య దూరం చేసే దుర్మార్గపు ఆలోచన చేస్తుందని మండిపడ్డారు. ఆలోచనకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ముద్దాడ భైరాగినాయుడు, వైసిపి మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, రాష్ట్ర మయువజన కార్యదర్శి చింతు రాఘవ, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుతో పేదలకు మేలు

నరసన్నపేట : జిఎస్‌టి తగ్గింపుతో పేదలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ మంగళవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు. తగ్గించిన జిఎస్‌టి ప్రకారం కొనుగోలు చేసే ప్రతి వస్తువుపైనా నూతన విధానం ప్రకారం రేట్లు అమలవుతున్నాయో? లేదో? ప్రజలు తెలుసుకోవాలన్నారు. వ్యాపారులు తప్పుడు జిఎస్‌టి బిల్లు ఇస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కార్పొరేషన్ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: జిఎస్‌సి పన్నులు తగ్గింపుపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సమావేశ మందిరంలో వాణిజ్య పన్నులశాఖ అధికారి కింజరాపు వెంకట రమణ ఆధ్వర్యాన జిఎస్‌టి తగ్గింపుపై నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపిడిఒ జి.ప్రసాద్, ఎడిఎ వద్దాది శ్రీనివాసరావు, డిటి డి.నారాయణమూర్తి, కూటమి నాయకులు లంక శ్యామ్, పిషిని జగన్నాథం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, బస్వ గోవిందరెడ్డి, లంక ప్రభ, పిషిని అసిరినాయుడు పాల్గొన్నారు.



రణస్థలం రూరల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

మందస : మండలంలోని కొత్తపల్లి సిద్ధిగాం పంచా యతీల్లో స్వయంశక్తి సంఘాల సభ్యులకు సూపర్ జిఎస్‌టి-సేవింగ్‌పై వెలుగు ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విఒఎలు చంద్రకళ, లక్ష్మి, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు బాలకృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ సిబ్బంది సమ్మె

పలాస : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది బుధవారం నుంచి సమ్మె చేయనున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏదైనా సమస్యలు వచ్చిన అంతరాయం కలిగిన సెక్షన్ ఆఫీసర్లకు, 1912 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. దీనిని వినియోగదారులు గమనించాలన్నారు.



పాటను పాడుతున్న భారతీ రమేష్ బృందం సభ్యులు

అలరించిన ఆర్కెస్ట్రా

శ్రీకాకుళం సిటీ: వస్తువుల కొనుగోలులో జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ వారోత్సవాలు సాంస్కృతిక జాతర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ పాఠశాల మైదానంలో భారతీ రమేష్ బృందం నిర్వహించిన ఆర్కెస్ట్రా కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరిస్తుంది.



అవగాహన కల్పిస్తున్న మల్లేశ్వరరావు

నిలిచిన ఇళ్లు పూర్తి చేయాలి

ఇచ్ఛాపురం: వివిధ దశల్లో నిలిచిన ఇళ్లు పూర్తి చేయాలని సోషల్ డెవప్‌మెంట్ స్పెషలిస్టు మల్లేశ్వర రావు అన్నారు. మండలంలోని బెల్లుపడ కాలనీలో మెప్మా టిఎంసి బి.భాస్కర్ అధ్యక్షతన అంగీకారంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు వివిధ దశల్లో నిలిచిన ఇల్లు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం బిసిలకు రూ.50 వేలు, ఎస్‌సిలకు రూ.50 వేలు, ఎస్‌టిలకు రూ.75 వేలు, ఆదివాసీ గిరిజనులకు రూ. లక్ష అదనంగా సహాయం చేస్తుందన్నారు. కార్యక్రమం లో మెప్మా సిఒ సంతోష్, రవికుమారి పాల్గొన్నారు.

కార్యదర్శులకు శిక్షణ

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ ప్రభుత్వం సంయుక్తంగా వార్డు సచివాలయ కార్యదర్శుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చట్టాలు, ఘనద్రవ వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కార్యదర్శులకు కమిషనర్ రమేష్ మంగళవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర కుమార్, వార్డు సచివాలయ సిబ్బంది, సీనియర్ రిసోర్స్‌పర్సన్ వెంకటేశ్వరరావు, కమలేశ్వర్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

సుడిదోమపై అవగాహన

కోటబొమ్మాళి: వరిసాగుకు సోకిన సుడిదోమను ప్రారంభదశలోనే నివారణ చర్యలు పాటించి అంతం చేయాలని ఎఒ ఎస్.గోవిందరావు రైతులకు సూచించారు. మండలంలోని కురుడు సచివాలయం పరిధిలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుడిదోమ నివారణకు పొలంలో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసి ఆరబెట్టి ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్న వరి చేనుకు పైమెట్రోడైన్ మందును 0.6 గ్రాములు, డైనోఫ్యూరాన్ మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొదులు తడిచేటట్టు స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. అలాగే చీడపీడల నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులపైనే కాకుండా జీవన ఎరువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.8.88 లక్షల విలువైన చెక్కులను నలుగురు లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రైవేటు వైద్యశాలలో భారీగా ఖర్చుచేసి చికిత్స పొందిన లబ్దిదారులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ముప్పిడి సురేష్, కుమరాపు రవికుమార్, బాలి శ్రీను, చింతపల్లి గోవిందు, కలిశెట్టి కన్నంనాయుడు, బాలి రామునాయుడు, బాలి సత్యనారాయణ, మన్నె లక్ష్మీప్రసాద్, వెలిచేటి రామకృష్ణ, మడిపాక గుణకారావు, కలిశెట్టి భాస్కరరావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతులు కల్పించేందుకు, మూడేళ్ల కాలపరిమితిని నిలుపుదల చేయడంపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను విఎఒలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. పిఎం, సిఎం, డిప్యూటీ సిఎంల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

నేత్ర వైద్య శిబిరాలకు స్పందన

లావేరు : మండలంలోని బే.జి.పురం యూత్ క్లబ్ పుష్పాగిరి నేత్రాస్పత్రి సహకారంతో మంగళవారం ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. ఆ సంస్థ కార్యదర్శి ఇజ్జడ అప్పారావు దీనిని ప్రారంభించారు. డాక్టర్ రమాదేవి 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 22 మందికి నేత్ర అద్దాలు అందించారు. 20 మందికి శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ ఎం.రామారావు, నున్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి వంద మంది రోగులు పాల్గొన్నారు. వీరిలో 40 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్ వారి బస్సులో శ్రీకాకుళం ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరడ భాస్కరరావు, ఆప్తాలజిస్టు కరుణాకరన్, కూన అరుణ తదితరులు పాల్గొన్నారు.



లావేరు : నేత్రాలను పరీక్షిస్తున్న వైద్యాధికారి రమాదేవి



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరావు

మునగ సాగుపై అవగాహన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిని మెరుగుపర్చే దిశగా మునగ పంట ఎంతగానో ఉపయోగపడుతుందని జీవనోపాధుల జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు నారాయణరావు, సత్యారావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం మునగ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మునగ పంట సాగు విధానాలు, ఆర్థిక ప్రయోజనాలు, రైతులకు లభించే మద్దతు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే ఆదాయ మార్గాలు, మార్కెట్ అవకాశాల గురించి వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, వివిధ సందేహాలను అడిగి సమాధానాలు పొందారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా ఎపిఎం త్రినాథమ్మ, ఎపిఒ రవి, హార్టికల్చర్ పాల్గొన్నారు.



పూడికలను తొలగిస్తున్న ప్రొక్లెయినర్

అమలపాడులో పూడికల తొలగింపు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని పూండి-అమలపాడు రోడ్డులో ప్రొక్లెయినర్‌తో మంగళవారం పూడికలను తొలగించారు. స్థానిక సర్పంచ్ దున్న రత్నం బాలరాజు పనులను దగ్గరుండి పరిశీలించారు. రహదారికి ఇరువైపుల ఉన్న చెట్లు పొదలు అల్లుకుని ప్రయాణానికి ఇబ్బంది కలిగిస్తున్నాయని అన్నారు. రహదారిపైకి చొచ్చుకొచ్చిన కొమ్మలను తొలిగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మలుపులు దగ్గర చెట్లు బాగా రోడ్డుపైకి వచ్చేయడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని జంగిల్ క్లియరెన్స్ చేపడుతున్న మణి తెలిపారు.

ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

అరసవల్లి: వచ్చే నెల 4న అరసవల్లి సినిమానోత్సవానికి చెట్టుకు బొట్టు పెట్టి అరసవల్లి గ్రామదేవత సిరుమాను ఉత్సవాల పండగ ప్రారంభమవుతాయని సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ తెలిపారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అసిరమ్మ తల్లి కళ్యాణ మండపంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పండగ పదేళ్లకు ఒకసారి నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాలను 2026 ఏప్రిల్ నెలలో ఘనంగా నిర్వహిస్తామని గుర్తు చేశారు. ఈ పండగ అరసవల్లి, కాజీపేట, పంపు హౌస్, ఆదిత్య నగర్ కాలనీ, తెలుగు ముసలయ్య కాలనీ, కొయ్యాన కన్నయ్య కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ వాసులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో అరసవల్లి, ఉంగటి రమణ, రామకృష్ణారావు, సీర చిన్నారావు, తెలుగు నాగేశ్వరరావు, డబ్బీరు వెంకటరావు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం: మండలంలోని కొఠారికి చెందిన పావని కుమార్తె దీయాలి అనే చిన్నారి న్యూమోనియా వ్యాధితో బాధపడుతుంది. శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక పరిస్థితి అంతఅంత మాత్రమే కావడంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న విశాఖకు చెందిన ఒఎస్‌జి ఫౌండేషన్, నారాయణ తమ్ము, శ్రావ్య, గ్రామ యువత, స్వచ్ఛంద సంస్థల తరుపున తక్షణ సహాయంగా రూ.1.600 లక్షలు కుటుంబ సభ్యులకు అందజేశారు.



ఆర్థికసాయం అందజేస్తున్న యువకులు